# RAMACHANDRA COLLEGE OF ENGINEERING

(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUK: Kakinada)

NH-5 Bypass Road, Vatluru (V), ELURU – 534 007, A. P.


## ECE Workshop Clips

### ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వర్క్‌షాపు

**పెదపాడు :** పెదపాడు మండలం వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబెడెడ్ సిస్టమ్స్ అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాపు బుధవారం ప్రారంభమైంది. విజయవాడకు చెందిన ప్రముఖ శిక్షణ సంస్థ ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ సంస్థచే వర్క్‌షాపులో విద్యార్థులకు శిక్షణను అందజేస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ ఘంటా రామచంద్రరావు తెలిపారు. ఈ వర్క్‌షాపు ద్వారా విద్యార్థులు వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి కావలసిన అన్ని అంశాలను తెలియజేస్తారని, ఇంజనీరింగ్ అంశాల్లో ప్రయోగాత్మకంగా వారి అనుభవాలు మెరుగుపరడానికి ఇవి దోహదం చేస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సంజయ్ డోలా అన్నారు. అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై ఇన్నోవేటివ్ సంస్థ నిపుణులు శిక్షణను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేటివ్ సంస్థ సీఈవో షేక్ ఖాసీమ్. వర్క్‌షాపు కోఆర్డినేటర్స్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి Thu, 29 December 2016
epaper.andhrajyothy.cor


### సాంకేతికత పై పట్టు సాధించాలి

**వట్లూరు, రాణీనగర్, (ఏలూరు విద్యావిభాగం), న్యూస్‌టుడే:** విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు సాంకేతిక సాధనాలు దోహదం చేస్తాయని ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ సంస్థ సీఈవో షేక్ ఖాసిం చెప్పారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు కార్యశాలను నిర్వహించారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో షేక్ ఖాసిం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంకేతికతపై పట్టు సాధించాలని చెప్పారు. తద్వారా మంచి ఉద్యోగావకాశాలు పొందగలరని అన్నారు. ఈ సందర్భంగా సాంకేతిక సాధనాల వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల కార్యదర్శి కె.వేణుగోపాల్, ప్రధానాచార్యుడు డాక్టర్ డి.సంజయ్ తదితరులు పాల్గొన్నారు.